జూనియర్ ఆర్టిస్ట్‌కు బెదిరింపులు..

యువకుడిపై కేసు నమోదు

వెంగళరావునగర్, జూన్ 30 : సినీ జూనియర్ ఆర్టిస్ట్ ఇంట్లోకి ప్రవేశించి.. బెదిరింపులకు పాల్పడిన యువకుడిపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడ యాదగిరినగర్‌లో నివాసం ఉండే యువతి సినిమాల్లో జూనియర్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తుంది. యువతికి.. ఇంటి సమీపంలో ఉండే శివతో పరిచయం ఉన్నది. ఇద్దరు సన్నిహితంగా ఉన్న సమయంలో శివ.. ఫొటోలు, వీడియోలు తీశాడు. కాగా.. ఇటీవల వారిమధ్య అభిప్రాయ బేధాలు వచ్చాయి. దీంతో ఆమె.. అతడిని దూరం పెట్టింది. దీన్ని భరించలేక శివ.. ఆదివారం యువతి ఇంటికి వెళ్లి లోపల నుంచి తలుపు వేశాడు. ఆ సమయంలో ఆమెతో పాటు మరో ఇద్దరు రూమ్‌మేట్‌లు ఉన్నారు. యువతి మెడ పట్టుకుని, అసభ్యకర పదజాలంతో దూషించడంతోపాటు.. ఆమె రూమ్‌మెట్‌లను బెదిరించాడు. బయటకు రాకపోతే.. గతంలో తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించాడు. ఆమెను అక్కడి నుంచి బలవంతంగా యూసుఫ్‌గూడ బస్తీకి తీసుకెళ్లి,అక్కడ కూడా రోడ్డుపై దూషించి, అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఫొటో తెచ్చిన తంటా..

వనమహోత్సవ కార్యక్రమంలో ఫొటోలు దిగుతుండగా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య గొడవ.. పరస్పరం ఫిర్యాదులు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఉండగానే దాడులు..


వన మహోత్సవ కార్యక్రమంలో గొడవపడుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

బండ్లగూడ,జూన్ 30 : వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మేయర్‌తో కలిసి ఫొటోదిగే విషయమై కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వివాదం చోటుచేసుకుని పరస్పరం దాడులకు పాల్పడ్డారు. ఇదంతా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఉండగానే జరగడం గమనార్హం. వివరాల్లోకి వెళ్తే.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆదివారం వన మహోత్స కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. దీనిని మేయర్ లతా ప్రేమ్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ప్రారంభించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేతో కలిసి మేయర్, అధికారులు మొక్కలు నాటుతూ ఫొటో దిగుతున్నారు. అయితే.. బీఆర్ఎస్ నేత మల్లేశ్.. మేయర్‌కు అడ్డుగా నిలబడి ఫొటో దిగుతుండగా అడ్డుగా ఉండవద్దని అక్కడి కాంగ్రెస్ నాయకులు సూచించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌గౌడ్‌కు, కాంగ్రెస్‌కు చెందిన కార్పొరేటర్లు చంద్రశేఖర్,శ్రీనాథ్‌రెడ్డిల మధ్య గొడవ జరిగి.. పరస్పరం దాడులకు పాల్పడ్డారు. అనంతరం ఇరువురు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే.. ఆ గొడవ అంతా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఉండగానే జరిగింది.

నాకు ప్రాణహాని ఉంది : హరీశ్‌గౌడ్

ఫిర్యాదు అనంతరం బీఆర్ఎస్ నేత హరీశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. తాను స్థానికంగా చేస్తున్న సేవలను చూసి కాంగ్రెస్ నేతలు ఓర్వలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. పోలీసుల సాక్షిగా తనను ఇష్టానుసారంగా బెదిరించారని ఆరోపించారు. వారినుంచి తనకు ప్రాణహాని ఉందని, పోలీసులు తనకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే.. తమపై అకారణంగా దాడులు చేశారని కార్పొరేటర్లు చంద్రశేఖర్, శ్రీనాథ్‌రెడ్డిలు తెలిపారు.

262మంది మందుబాబులు పట్టుపడ్డారు..

సిటీబ్యూరో, జూన్ 30 (నమస్తే తెలంగాణ): మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిపై సైబరాబాద్ పోలీసులు కొరడా జులిపిస్తున్నారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఈనెల 29న నిర్వహించిన తనిఖీల్లో 262మంది మందుబాబులు పట్టుబడ్డారు. ఇందులో అత్యధికంగా 191మంది ద్విచక్రవాహనదారులే ఉండడం గమనార్హం. 56మంది నాలుగు చక్రాల వాహనదారులు, 11మంది త్రిచక్ర వాహనదారులు, నలుగురు భారీ వాహనదారులు పట్టుబడినట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు పట్టుబడిన వారందరిని కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

అసభ్య ప్రవర్తన..

వెంగళరావునగర్, జూన్ 30: రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ యువతి పట్ల ఇద్దరు అసభ్యకరంగా ప్రవర్తించారు. ఈ ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్‌లోని లేడీస్ హాస్టల్‌లో నివాసం ఉండే ఓ యువతి తన స్నేహితుడితో కలిసి శుక్రవారం రాత్రి 9.30 గంటల సమయంలో టీ తాగేందుకు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా మధురానగర్ ఇండోర్ స్టేడియం వద్దకు రాగానే ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి.. ఆ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

క్వారీగుంతలో పడి వ్యక్తి..

జగద్గిరిగుట్ట, జూన్30 : మద్యం మత్తులో క్వారీ గుంతలో పడిన ఓ వ్యక్తి మృతి చెందాడు. జగద్గిరిగుట్ట పోలీసుల వివరాల ప్రకారం.. గాజులరామారం, బాలయ్యనగర్‌లో నివాసముండే సత్తయ్య(58) భవన నిర్మాణ మేస్త్రీ. ఒంటరిగా ఉంటూ తరచూ మద్యం తాగుతుంటాడు. ఈ క్రమంలో మూడు రోజుల కిందట బస్తీ నుంచి బయటకు వెళ్లి.. సమీపంలో ఉన్న క్వారీ గుంతలో ప్రమాదవశాత్తు పడి.. మృతి చెందాడు. ఆదివారం స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి.. పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈసీఎల్‌లో ఉంటున్న మృతుడి కుమారుడు నరేశ్‌కు సమాచారం అందించారు.

హాషిష్ ఆయిల్ సరఫరా.. వ్యక్తి అరెస్టు

నిందితుడు, స్వాధీనం చేసుకున్న హాషిష్ ఆయిల్‌తో ఎక్సైజ్ పోలీసులు

బేగంపేట్ జూన్ 30: హాషిష్ ఆయిల్‌ను సరఫరా చేస్తున్న ఓ వ్యక్తిని బేగంపేట్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గంజాయి రవాణా అవుతుందన్న సమాచారంతో ఎక్సైజ్ ఎస్టీఎఫ్ టీమ్ బృందం ఆదివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో కీసర మండలం, రాంపల్లి గ్రామానికి చెందిన రిత్విక్‌నాయుడు 80 గ్రాముల హషిష్ ఆయిల్‌ను తీసుకుని వచ్చాడు. అప్పటికే సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు అతడిని పట్టుకున్నారు. అతడి నుంచి 800 గ్రాముల హాషిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకుని, అతడిని అరెస్టు చేశారు. పట్టుకున్న డ్రగ్స్ విలువ సుమారు లక్షన్నర రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. ఈ తనిఖీలో ఎస్ఐలు బాలరాజు, ప్రదీప్‌రావ్, నవనీత, సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గానగర్ చౌరస్తాలో లారీ బీభత్సం..

ధ్వంసమైన కారు, ఆటోలు

లారీ బీభత్సానికి కారు, ఆటోలపై పడిన గోడ

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 30: అతివేగంతో వస్తున్న లారీ అదుపుతప్పి గోడను ఢీకొనగా..అది కూలి కారు, ఆటోలపై పడి.. అవి ధ్వంసమయ్యాయి. ఈ సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ మధు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్‌బీనగర్ నుంచి లారీ(ఏపీ07 ఎక్స్0369)ను డ్రైవర్ వి.వెంకటేశ్ అతివేగంగా నడిపిస్తున్నాడు. దుర్గానగర్ చౌరస్తాకు రాగానే అదుపుతప్పి గోడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గోడ కూలి అక్కడే ఉన్న బుచ్చయ్య కారు (టీఎస్06ఈఈ9580), జి.బాలరాజ్ ఆటో (టీఎస్09యూ ఏ4123)లపై పడింది. దీంతో కారు, ఆటోలు పూర్తిగా ధ్వంసమైయ్యాయి. అయితే.. ప్రమాదం జరిగిన సమయంలో ఆటో, కారులో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడగా పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై లైంగికదాడి..10 మంది అరెస్టు

నేరేడ్‌మెట్, జూన్ 30: బాలికపై లైంగికదాడి కేసులో 10మంది నిందితులను ఆదివారం నేరేడ్‌మెట్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇళ్లలో పనిచేసుకుంటూ జీవనోపాధిపొందుతున్న ఓ మహిళకు ముగ్గురు కుమార్తెలు . రెండో కుమార్తె (12)కు నేరేడ్‌మెట్, వినాయకనగర్‌కు చెందిన చక్కొల్ల నరేశ్ (26), సిరిపంగ విజయ్‌కుమార్ (23)లు మత్తుమందు అలవాటు చేశారు. ఈక్రమంలో పలుమార్లు బాలికను వినాయకనగర్‌కు తీసుకొచ్చి కూల్‌డ్రింగ్‌లో మత్తుమందు కలిపి తాగిపించి 8మంది మిత్రులతో కలిసి వారు లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో బాలిక అనారోగ్యానికి గురికాగా తల్లి దవాఖానకు తీసుకువెళ్లగా.. గర్భవతి అని తేలింది. వెంటనే బాలిక తల్లి కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌కు కేసును బదిలీ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టి.. నిందితులు నరేశ్,విజయ్‌కుమార్, దినకర్‌నగర్‌కు చెందిన బాలి (23), దీపక్ (25), సింహాద్రినగర్‌కు చెందిన కృష్ణ (22), వినాయకనగర్‌కు చెందిన కిరణ్ (26), ఓల్డ్ సఫిల్‌గూడకు చెందిన అజయ్ (23), సాయినాథ్‌పురంకు చెందిన జేమ్స్ (24), ఈస్ట్ ఆనంద్‌బాగ్‌కు చెందిన మధు (30), ఆర్టీసీ కాలనీకి చెందిన బాలు (25)లను గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిలో 7మంది నిందితులపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు సీఐ తెలిపారు.

ఓఆర్ఆర్ మీదుగా గంజాయి రవాణా..

ముగ్గురు అరెస్టు.. 33 కిలోలు స్వాధీనం

కేసు వివరాలను వెల్లడిస్తున్న డీసీపీలు కోటిరెడ్డి, శ్రీనివాస్

కుత్బుల్లాపూర్, జూన్ 30 : ఏపీ, రాజమహేంద్రవరం నుంచి నగరానికి గంజాయి తరలిస్తున్న ముఠాను సైబరాబాద్ ఎస్ఓటీ, శామీర్‌పేట్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 33 కిలోల గంజాయితోపాటు రూ.50వేల నగదు, నాలుగు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం పేట్ బషీరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఎస్ఓటీ సైబరాబాద్ డీసీపీ శ్రీనివాస్‌లు వివరాలు వెల్లడించారు. ఏపీ, ఏలూరుకు చెందిన గేదెల సతీశ్, గన్నవరంకు చెందిన కోరాడ సాయికుమార్, బండారు శివకుమార్‌లు ఒడిశా నుంచి దిగుమతి చేసుకున్న ఎండు గంజాయిని ఏపీ, రాజమహేంద్రవరం నుంచి ఓఆర్ఆర్ మీదుగా నగరానికి తీసుకొస్తున్నారు. సమాచారం అందుకున్న సైబరాబాద్ ఎస్ఓటీ టీంతో పాటు శామీర్‌పేట్ పోలీసులు ఈ నెల 28న శామీర్‌పేట్‌లోని ఓఆర్ఆర్ టోల్ గేట్ వద్ద బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా.. 33 కిలోల ఎండు గంజాయి లభించింది. వెంటనే ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకుని..గంజాయిని స్వాధీనం చేసుకుని ఆదివారం రిమాండ్‌కు తరలించారు. కేసును ఛేదించిన ఎస్ఓటీ టీంతో పాటు శామీర్‌పేట్ పోలీసులను డీసీపీలు అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ శోభన్‌కుమార్, పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు, శామీర్‌పేట్ సీఐ శ్రీనాథ్‌తో పాటు ఎస్ఓటీ టీం, శామీర్‌పేట్ పోలీసులు పాల్గొన్నారు.

31.2కిలోలు సీజ్..

సిటీబ్యూరో, జూన్ 30 (నమస్తే తెలంగాణ): గంజాయి రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టుచేశారు. నిందితుడి వద్ద నుంచి 31.2కిలోల గంజాయి, సెల్‌ఫోన్‌తో పాటు మారుతీ 800కారును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఏపీలోని విజయవాడకు చెందిన బోయినిపల్లి సురేశ్ సులభంగా డబ్బు సంపాదించడం కోసం గంజాయి రవాణా చేస్తున్నాడు. గంజాయి ప్యాకెట్లను ప్రత్యేకంగా తయారు చేసిన గ్యాస్ ట్యాంక్‌లో పెట్టి తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు ఆదివారం నాగోల్ ఠాణా పరిధిలో అతడిని తనిఖీ చేయగా.. రూ.8.5లక్షల విలువ చేసే 31.2కిలోల గంజాయి లభించింది. వెంటనే అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

షూటింగ్ పోటీల్లో వంశీధర్‌కు హ్యాట్రిక్ గోల్డ్‌మెడల్..

బంగారు పతకాన్ని అందుకున్న డాక్టర్ వంశీధర్

ఖైరతాబాద్, జూన్ 30 : తెలంగాణ రాష్ట్ర షూటింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో నగరానికి చెందిన డాక్టర్ వంశీధర్ నాలి హ్యాట్రిక్ గోల్డ్‌మెడల్ సాధించారు. హైదరాబాద్‌లోని శాట్స్ రేంజ్‌లో నిర్వహించిన పోటీల్లో 10 మీటర్లు రైఫిల్ మాస్టర్‌మెన్, ఇండివిడ్యూవల్ విభాగంలో 400లకు 380 స్కోరు చేసి గోల్డ్‌మెడల్ సాధించారు. ఈ పోటీల్లో మూడుసార్లు పాల్గొని మూడు బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు.

ఆలయానికి వెళ్తుండగా ఢీకొన్న కారు

ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

నాగప్ప(ఫైల్)

మూసాపేట, జూన్30: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ముత్తు తెలిపిన వివరాల ప్రకారం... కూకట్‌పల్లికి చెందిన కె.నాగప్ప(70).. తన ఇంటి పక్కన ఉన్న లక్ష్మితో కలసి ఐడీఎల్ చెరువు సమీపంలో ఉన్న రంగనాయిక స్వామి ఆలయానికి స్కూటీపై బయలుదేరారు. కూకట్‌పల్లిలోని మిలటరి రాజన్న హోటల్ వద్దకు రాగానే వేగంగా వచ్చిన కారు.. వారిని ఢీ కొట్టడంతో వారిద్దరు కింద పడిపోయారు. తీవ్రగాయాలైన వారిని స్థానిక అమోరు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ నాగప్ప మృతి చెందగా, లక్ష్మి చికిత్స పొందుతుంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అభినవ్‌బింద్రా ఫౌండేషన్‌కు 25 లక్షల చెక్కు

హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ వేదికగా జరిగిన బాటిల్‌గ్రౌండ్స్ మొబైల్ సిరీస్ 2024(బీజీఐఎస్) ఫైనల్‌కు ముఖ్య అతిథిగా దిగ్గజ షూటర్ అభినవ్‌బింద్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా లీగ్ నిర్వాహకులు క్రాఫ్టన్ ఇండియా రూ.25 లక్షల చెక్కును అభినవ్‌బింద్రా ఫౌండేషన్‌కు అందజేశారు.

వైజాగ్ వారియర్స్ టైటిల్ స్పాన్సర్‌గా ఫన్88

హైదరాబాద్, ఆట ప్రతినిధి: ఆంధ్ర ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) బరిలోకి దిగుతున్న హైదరాబాద్‌కు చెందిన లైఫ్‌స్పాన్ ప్రైవేట్ లిమిటెడ్ సహయాజమాన్యంలోని వైజాగ్ వారియర్స్ టీమ్‌కు టైటిల్ స్పాన్సర్‌గా ఫన్88 న్యూస్ వ్యవహరించనుంది. ఈ సీజన్ కోసం వైజాగ్ వారియర్స్‌తో కలిసి ఫన్88 కొనసాగనున్నట్లు ఫ్రాంచైజీ సహయజమాని నరేంద్ర రామ్ పేర్కొన్నారు. బీసీసీఐ గుర్తింపు పొందిన ఏపీఎల్‌లో ప్రతిభ కల్గిన యువ క్రికెటర్లను ప్రోత్సహించేందుకు ఇలాంటివి దోహదపడుతాయని ఆయన అన్నారు. ఏపీఎల్‌లో సత్తాచాటడం ద్వారా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం లభిస్తుందని వివరించారు.

క్రికెట్ బెట్టింగ్.. ఇద్దరు అరెస్ట్

రూ.25.55లక్షలు సీజ్

సిటీబ్యూరో, జూన్ 30 (నమస్తే తెలంగాణ): క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.25.55 లక్షల నగదు, మూడు సెల్‌ఫోన్‌లు, లాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం...ఐఎస్ సదన్ పీఎస్ పరిధిలోని మారుతీ నగర్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ సోహెల్, ఎండి.ఫర్హతుల్లాతో కలిసి భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్‌కప్ 2024పై క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగా పంటర్ల నుంచి గూగుల్‌పే, ఫోన్‌పే ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారు. కొన్నిసార్లు ఏజెంట్‌గా వ్యవహరించే ఫర్హతుల్లా నేరుగా వెళ్లి పంటర్ల నుంచి డబ్బులు వసూలు చేస్తుంటాడు. కాగా.. ఈనెల 29న క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతుండగా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.25.55లక్షల నగదు, సెల్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు.

శుభకార్యానికి తీసుకెళ్ల లేదని విద్యార్థిని..

కాచిగూడ,జూన్ 30: శుభకార్యానికి తీసుకువెళ్లలేదని మనస్తాపం చెందిన 7వ తరగతి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ, లింగంపల్లి ప్రాంతానికి చెందిన గణేశ్ కుమార్తె అట్కూరి రుకిత(12) బర్కత్‌పురలోని బీఆర్ఆర్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నది. కామారెడ్డిలో జరుగుతున్న శుభకార్యానికి తండ్రి తీసుకుపోలేదు. దీంతో మనస్తాపం చెందిన రుకిత ఆదివారం ఇంట్లో ఎవరులేని సమయంలో రాడ్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న కాచిగూడ పోలీసులు, క్లూస్‌టీం ఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

జీవితంపై మనస్తాపంతో జిమ్ కోచ్..

జవహర్‌నగర్, జూన్ 30: జీవితంపై మనస్తాపం చెందిన ఓ జిమ్ కోచ్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని ఆనంద్‌నగర్ కాలనీలో రమేశ్(43) ఉంటూ స్థానికంగా జిమ్‌లో పనిచేసేవాడు. 2011లో స్వాతిని వివాహం చేసుకున్నాడు. అయితే.. దంపతుల మధ్య మనస్పర్థాలు రావడంతో 8ఏండ్ల క్రితం స్వాతితో విడాకులు తీసుకున్నాడు. ప్రస్తుతం సోదరుడు ఆనంద్ వద్ద రమేశ్ ఉంటున్నాడు. కాగా.. ఈ నెల 29న ఆనంద్.. తమ్ముడి కోసం అన్నం తీసుకువచ్చి కింది పోర్షన్‌లో పెట్టి వెళ్లాడు. క్రికెట్ చూస్తున్నాను.. తరువాత తింటా అని రమేశ్ చెప్పగానే వెళ్ళిపోయాడు. ఈ నెల 30న ఆనంద్ పనికి వెళ్లగా... రమేశ్ ఇంట్లో నుంచి బయటకు రాకపోవడంతో ఆనంద్ భార్య భాగ్యలక్ష్మి, కూతురు జ్యోతికలు కింది పోర్షన్‌కు వెళ్లి చూడగా రమేశ్ ఫ్యాన్‌కు చున్నీతో వేలాడుతూ కనిపించాడు. వెంటనే ఆనంద్‌కు సమాచారం అందించి.. చుట్టుపక్కల వారి సాయంతో కిందికి దించారు. ఒంటరితనంతో బాధపడుతూ జీవితంపై మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుని ఉంటాడని తెలిపారు. ఈ మేరకు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

OLD AGE HOME

★ వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

HOME TUITIONS

★ Walk-in-Interview for Home Tutors, School Teachers, Lecturers all Subjects @ Uppal Zone, Part Time/Full Time. DESU Educational Academy. 9701004500. NT-339521

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: 7 జులై–అమరనాథ్ + నవదేవి, 20 సెప్టెంబర్–చార్‌ధామ్, 5 అక్టోబర్ మరియు 6 నవంబర్–కాశీయాత్ర, 10 డిసెంబర్–రామేశ్వరం @ 9908844377. NT-339527

PLOT FOR SALE

★ మీ పిల్లల బంగారు భవిష్యత్ కొరకు... అతి తక్కువ ధరకే ప్లాట్... నెల EMI పద్ధతిలో... 1 గుంట భూమి రూ. 2,40,000/-, స్పాట్ రిజిస్ట్రేషన్, జీడికల్ రామాలయం దగ్గరలో, యాదగిరిగుట్ట @ ఆలేరు. Cont: 8179608180. NT-325859

PLOT FOR SALE

★ అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★ బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★ 101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

★ బీబీనగర్ స్వర్ణగిరి టెంపుల్ దగ్గర ఫాం సైట్ 121, 242 గజాల ప్లాట్లు మరియు భువనగిరి, యాదగిరిగుట్టలో HMDA/DTCP ప్లాట్లు కలవు. Ph: 8639201611,